

19 తేదీ జిల్లాపరిషత్తు కార్యాలయంలో ఆవిష్కరింపబడిన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి తైలవర్ణ చిత్తరువు.

# నెల్లూరులో శ్రీ సంజీవరెడ్డి జన్మదినోత్సవం

## ముఖ్యమంత్రి, ఏ. సి. చిత్రపటాల ఆవిష్కరణ

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి 51 జన్మదినం, నెల్లూరుజిల్లా పరిషత్తు అధ్వర్యాన, 19 తేది సెంట్రల్ బ్యాంక్ మిద్దెమీద ఉత్సాహవంతంగా జరిగింది. ఈ సందర్భంలో శ్రీ సంజీవరెడ్డి, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారల చిత్రపటాలను రాజ్యసభ సభ్యులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి(?) ... పిడతల రామయ్యనాయుడు గారు ఆవిష్కరించారు. ఈ సభకు శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

ఆరోజు ఉదయం దేవాలయశాఖ పుత్రవతుపై నెల్లూరు తల్పగిరి రంగనాథ స్వామి, సవాలుపేట శివాలయం, శ్రీ వేణు గోపాలస్వామి ఆలయాలలో పూజలుజరిగి, ఆ పూజాఫలములు, ప్రసాదములను, దేవాలయ ధర్మకర్తలలో అర్చకులు సభాస్థలికి తీసుకొనివచ్చారు.

శ్రీ పిడతల రామయ్యనాయుడుగారు శ్రీ సంజీవ రెడ్డి, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారల రాజకీయ జీవిత ప్రాశస్త్యాలను వివరించారు.

—కొరవ 10 వ పేజీలో



19 తేది జిల్లాపరిషత్తు కార్యాలయంలో ఆవిష్కరింపబడిన శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి చిత్రపటం.

# పల్లెలు

* కనిగిరి చక్కెర సమస్య తీరింది
* సింగరాయకొండ-సంగంబాబు మృతి
* తూర్పుకంభంపాడు దొంగతనాలు
* నేతివారిపాళెం యువకుని హత్య
* ఇంటివసతిలేని రావూరు పాఠశాల

### కనిగిరి చక్కెర పంపకం

ఇప్పటిలో చక్కెర పంపకానికి ఎనిమిది అంగళ్ళు ఏర్పాటు చేయబడినవి. ఒక్కొక్క షాపుకు బదులుస్తారిచ్చారు. షాపు షుఒకరికి కేంచు వార్తలు వించుతేసారు. షాపులలోని పిల్లలు ప్రకారం అయా ఇండ్లకుపోయి తనిఖీచేయడం గూడా జరిగింది. దీనివల్ల అవసరంలేనివారు తీసుకపోయి అమ్ముకునే అవకాశం పూర్తిగాపోయింది. కాఫీ హోటళ్ళకు, మిఠాయి దుకాణాలకుగూడా అర్థ ఇంత వంతున ఇవ్వబడింది. దీనితో చక్కెర సమస్య పూర్తిగా తీరిపోయినట్లే. ఈ విషయంలో తాసిల్దారు శ్రీ టి. వెంకటేశ్వర్లు గారి కృషి ప్రశంసనీయం.

—వై. సంగయ్య

### కీ. శే. సంగంబాబు

సింగరాయకొండ నివాసి, రిటైర్డు రివిన్యూ డివిజనల్ ఆఫీసరైన శ్రీ చిలకల పూడి సంగంబాబుగారు 22 తేది హృద్రోగంతో మద్రాసు జనరల్ హాస్పిటల్‌లో దివంగతులైనారు. వారి వయస్సు షుమారు 65 సంవత్సరాలుంటుంది.

శ్రీ సంగంబాబు రివిన్యూ డివిజనల్ ఆఫీసరుగాను, అవిభక్త మద్రాసురాష్ట్రంలో వ్యవసాయ శాఖామాత్యుని అంతరంగిక కార్యదర్శిగాను పనిచేసి, మంచిపేరుతో పుద్యోగ విరమణ చేసినవ్యక్తి. వీరు కందుకూరు ఆర్. డి. ఓ.గా వుండగా ఈతాలూకాలో హైస్కూళ్ళ స్థాపనకు ఎంతో కృషి చేసినవారు. 1955 లో వుద్యోగ విరమణానంతరం సింగరాయకొండలో స్థిరనివాస మేర్పరచుకొని, సహకార గృహనిర్మాణ సంఘము నేర్పరచి, సదరు సంఘాధ్యక్షులుగాగూడా సేవజేసారు. ఇటీవలే యంగ్ మెన్సు అసోసియేషన్ అధ్యక్షులుగాగూడా ఎన్నుకోబడినారు. 1962 జనరల్ ఎన్నికలలో జనసంఘం అభ్యర్థిగా కొండపి నియోజక వర్గంనుండి శాసనసభకు పోటీ చేసారు.

శ్రీ సంగంబాబు ఆత్మకు శాంతికలుగుగాక. వారి కుటుంబానికి మాసానుభూతి.

—వి. ఎల్. నారాయణ



నెల 19 తేది తిరుపతికొండమీద విద్యాసంస్థలలోవున్న ... హాస్టలు విద్యార్థినీ విద్యార్థులు, ముఖ్యమంత్రి జన్మదినోత్సవం సందర్భంగా వారి సభ్... సందించారు. హాస్టలు విద్యార్థులతో (ఎడమనుండి) చిత్తూరు జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ ఆర్. నాదమునిరెడ్డి, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, హాస్టలు నిర్వాహకుడు శ్రీ బాలకృష్ణారెడ్డిగారలు కలరు.

### తూర్పుకంభంపాడుదొంగతనాలు

ఆత్మకూరు తాలూకా తూర్పుకంభంపాడు ప్రాంతంలో దొంగతనాలు, మాన

—కొరవ 10 వ పేజీలో

# నందన వనంలో సుడిగాలి: లక్షనష్టం

నందనూరు తాలూకా నందనవనం గ్రామంలో 25 తేది సాయంకాలం ప్రచండంగా అర్ధగంటసేపు వీచిన సుడిగాలి వల్ల విపరీత నష్టం సంభవించింది. చెట్లు కూకటివ్రేళ్ళతోగూడా పెళ్లగింపబడినవి. ఆ గ్రామం అంతా ఎగిరిపోయింది. పొగాకు బ్యారెన్లు, ఇండ్లు కూలిపోయినవి. ఇండ్లు కూలిపోయినవారు నిరాశ్రయులైనారు. ఈసుడిగాలి మనుష్యులను గూడా వర్షాంగు దూరం నెట్టుకొనిపోయింది. పశునష్టం కొద్దిగా సంభవించింది. జననష్టంలేదు.

ఆస్తినష్టంమాత్రం లక్షరూపాయలకు పైగావుంటుంది. ప్రభుత్వం నష్టపడిన వారికి తగువిధంగా సహాయపడవలెను.

—కోనూరు శింగయ్య, పంచాయతి అధ్యక్షుడు.


## Save Time...Save Steps...Save Money

OUR
JANATA DEPOSIT SCHEME

brings banking service to your door & enables you to save even as little a sum as nP. 25 per day.

| Daily saving of | | |
|---|---|---|
| nP. 25 will bring you back Rs. | | 500 |
| Re. 1 | do | 2,000 |
| Rs. 5 | do | 10,000 |
| at the end of 5 years. | | |

For Details:-
Please contact your nearest Branch Agent
THE CANARA BANKING CORPORATION Ltd.,
Regd. Office : UDIPI. Adm. Office : MANGALORE.


# ఉలవపాడులో హాస్టలు ఆవశ్యకత

## హైస్కూలు వార్షికోత్సవ సభలో విజ్ఞప్తులు, ఉపన్యాసాలు

**ఉలవపాడు:-** హైస్కూలు వార్షికోత్సవం కావలి హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ కానుమల రామస్వామిగారి అధ్యక్షతన జరిగింది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ గుడ్లూరు రమణయ్య వార్షికనివేదికను సమర్పిస్తూ, గ్రామాలనుండి వచ్చే విద్యార్థులసంఖ్య పెరుగుతున్నదని, మధ్యాహ్నసమయంలో వారు భోజనంచేయుటకు వసతి లేదని, దానికి ఒకగది నిర్మించడం అవసరమని, పేదవిద్యార్థులకు హాస్టలుగూడా అత్యవసరమనిచెప్తూ, ఈ వసతులను కల్పించవలసిందిగా శ్రీ దేవులపల్లి వెంకట కృష్ణారెడ్డి మున్నగు దాతలకు విజ్ఞప్తి చేసారు. ఈ సంవత్సరం ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులకు రాత్రిపూటగూడా ప్రత్యేక తరగతులు ఏర్పాటుచేసి బోధించడం జరి

—కొరవ 10 వ పేజీలో

### పాఠశాలల వార్షికోత్సవాలు

